జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 8-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 505 పేజీలు: 4 వెల : రూ.7

# మాజీ జవాన్.. దొంగయ్యాడు!



* బెట్టింగ్ వ్యసనంతో అప్పులపాలు
* తీర్చే దారి లేక చోరీలు
* విశాఖ పోలీసులకు పట్టుబడిన కిరణ్
* మూడు దొంగతనం కేసుల్లో శిక్ష
* వివరాలు వెల్లడించిన ఏసీపీ నరసింహామూర్తి

**శ్రీకాకుళం క్రైం/విశాఖపట్నం, నవంబరు 7 (వార్త):** బెట్టింగ్‌లు ఆడి అప్పులపాలై.. ఉన్న ఆస్తులను అమ్మినా ఇంకా అప్పు తీరకపోవడంతో ఏకంగా ఓ మాజీ జవాన్ దొంగగా మారి.. చివరకు కటకటాల పాలైన ఘటన విశాఖపట్నంలో చోటుచేసుకుంది. దొంగగా మారిన మాజీ జవాన్ శ్రీకాకుళం చెందినవాడు కావడంతో ఈ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం విశాఖపట్నంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి మీడియాకు వివరించారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం గొప్పిలికి చెందిన కిరణ్ విశాఖపట్నంలోని జ్ఞానాపురం ప్రాంతంలో నివాసముంటున్నాడు. అతను ఆర్మీలో సైనికుడిగా పనిచేసి రిటైరయ్యాడు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడుతూ రూ.కోటికిపైనే పోగొట్టుకున్నాడు. ఇళ్లు, ఆస్తులు అమ్మేసినా అప్పులు తీరలేదు. అప్పు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడంతో చివరకు దొంగతనానికి సిద్ధమయ్యాడు. జులై 17న సీతమ్మధార ఏఎస్సార్‌నగర్ ప్రాంతానికి చెందిన గుంటూరు విక్రమాదిత్యవర్మ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని డైమండ్, బంగారు ఆభరణాలు దొంగిలించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాజు సిబ్బందితో సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. కిరణ్ చోరీకి పాల్పడినట్టు గుర్తించి పట్టుకున్నారు. దొంగలించిన 130 గ్రాముల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గతంలో మూడు దొంగతనం కేసుల్లో శిక్ష అనుభవించి వచ్చాడని ఏసీపీ నరసింహమూర్తి తెలిపారు.



# భక్తుల భద్రతకే ప్రాధాన్యం

* నదిలో తెప్పలు విడిచిపెట్టడానికి అనుమతి ఇవ్వొద్దు
* ఏమైనా సంఘటనలు జరిగితే కమిటీ సభ్యులదే బాధ్యత
* అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి
* అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* శ్రీముఖలింగంలో బాలియాత్ర బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షణ





**జలుమూరు, నవంబరు7 (వార్త):** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖ లింగేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల్లో ఈ నెల 9వ తేదీన జరగనున్న బాలియాత్ర మహోత్సవానికి సంబంధించి అన్ని విభాగాలు సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శుక్రవారం జలుమూరు మండలంలోని శ్రీముఖలింగం ఆలయ ప్రాంగణం, తీర్థ ఘాట్, నదీ తీర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయనతో పాటు పోలీసు, దేవస్థానం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, అగ్నిమాపక, ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలియాత్ర సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరవుతారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురక్షితమైన వాతావరణం కల్పించడం మా ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు సీసీ కెమెరాలు, బారికేడ్లు, క్యూలైన్ వ్యవస్థలు సక్రమంగా ఉండేలా చూస్తామన్నారు. రోప్ పార్టీలు, మూవింగ్ పార్టీలు ఎప్పటికప్పుడు గమనిస్తూ విధుల్లో ఉండాలని ఆదేశించారు. వంశధారనదిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉందని, స్నానాల రేవు ఘట్టం లోతుగా ఉన్నందున నదిలో తెప్పలు విడచి పెట్టడానికి భక్తులకు అనుమతి ఇస్తే ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బదినకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఒక వేళ తెప్పోత్సవం నదిలో జరిగితే ఏమైనా ఘటనలు సంభవిస్తే కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తాత్కాలిక లైటింగ్, పార్కింగ్, రహదారి మార్గాలు, శానిటేషన్ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు. భక్తుల అంచనా సంఖ్యను ఆధారంగా చేసుకుని బందోబస్తు స్కీమ్‌ను రూపొందించాలన్నారు. ఆయన వెంట టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు, జలుమూరు ఎస్ఐ అశోక్ బాబు, తహశీల్దార్ జె.రామారావు, దేవస్థానం అధికారులు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా ఉప్పు మడుల్లో

# పోర్ట్ రోడ్ నిర్మాణం

* ఆందోళనకు దిగిన ఎన్.ఎస్ కంపెనీ యాజమాన్యం, ఉప్పు కార్మికులు
* కోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ రోడ్డు పనులు

**సంతబొమ్మాళి, నవంబరు 7 (వార్త):** మూలపేట పోర్ట్ యాజమాన్యం ఉప్పుమడుల్లో దౌర్జన్యంగా రైల్వే లైన్ కోసం రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఎన్.ఎస్ కంపెనీ చెందిన యాజమాన్యం, ఉప్పు కార్మికులు, సిబ్బంది శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే నౌపడ సాల్ట్ రన్ 1956 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గత 65 ఏళ్లుగా 375.64 ఎకరాల్లో ఉప్పుసాగును చేస్తున్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నష్టపరిహారం చెల్లించకుండా ఉప్పుమడులు మీదుగా పోర్ట్ యాజమాన్యం రైల్వే లైన్ కోసం రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఉప్పు తయారీ యాజమాన్యం, కార్మికులు పోర్ట్ రోడ్డు నిర్మాణం పనులను ఆపాలని చెప్పిన దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణ పనులను పోర్ట్ సిబ్బంది చేపడుతున్నారు. హైకోర్టు ఆర్డర్ ఉన్న పోర్టు యాజమాన్యం దౌర్జన్యంగా ఉప్పుమడులు మీదుగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని, దీంతో ఉప్పు పంటకు నష్టం జరిగిందని యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ పరిశ్రమంలో చుట్టుపక్కల వివిధ గ్రామస్తులు పనిచేస్తున్నారని వాళ్ళకి ఇబ్బంది కలిగే అవకాశం ఉందని యాజమాన్యం తెలుపుతోంది. కోర్టు స్టేటస్ కో ఆర్డర్ జారీ చేసినప్పటికీ పోర్టు యాజమాన్యం హైకోర్టు ఆదేశాలు పట్టించుకోకుండా బేఖాతర్ చేయడం విశేషం. పోర్ట్ యాజమాన్యం స్పందించి ఉప్పు పరిశ్రమకు న్యాయం చేయాలని ఉప్పు యాజమాన్యం కోరుతుంది.



# ఏకీకృత భారత రూపశిల్పి.. సర్దార్ వల్లభాయ్ పటేల్

* జాతీయ ఐక్యత యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల శాసన సభ్యులు ఈశ్వరరావు
* చదువుకున్న యువతకు అండగా ప్రభుత్వం
* డా.బీఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని
* చిలకపాలెం నుంచి కేశవరెడ్డి స్కూల్ వరకూ జాతీయ సమైక్యత ర్యాలీ
* తరలివచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు




**శ్రీకాకుళం/ఎచ్చెర్ల నవంబరు7 (వార్త):** ఏకీకృత భారత రూపశిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జాతీయ ఐక్యత యాత్ర కార్యక్రమం ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కొనసాగుతున్న స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఎచ్చెర్లలో రెండో విడత జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ చిలకపాలెం నుంచి కేశవ రెడ్డి స్కూల్ వరకు సాగింది. డా.బీఆర్ఏయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పలు కళాశాలల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కేంద్ర యువజన, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని మేరా భారత్, జాతీయ సేవా పథకం జిల్లా శాఖలు సంయుక్తంగా ఈ ర్యాలీను చేపట్టాయి. అనంతరం స్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. వందేమాతరం రచన జరిగి 150 వసంతాల సంబరాలు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ ఈ మహాకార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. డా.బీఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత దేశంలో 565 సంస్థానాల ఏకీకరణకు పటేల్ చేసిన కృషి వలన భారత్ నేడు సమైక్యంగా ఉందన్నారు. చదువుకున్న యువత విదేశాలకు వెళ్లకుండా వికసిత్ భారత్‌లో పాల్గొని దేశానికి అండగా నిలవాలని కోరారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వందేమాతరం గేయాన్ని మన జీవనాడిగా చేసుకోవాలని కోరారు. భారత దేశానికి అఖండ రూపాన్ని ఇచ్చిన సర్దార్ వల్లభాయ్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే యువజనోత్సవాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నేత చౌదరి బాబ్జి కోరారు. ఈ కార్యక్రమంలో ఐఐఐటి డైరెక్టర్ కె.వి.జి.డి. బాలాజీ, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.అడ్డయ్య, మేరా భారత్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట ఉజ్వాల్, ఎస్.ఎస్.ఎస్. జిల్లా కోఆర్డినేటర్ డా. డి.వనజ, ఎచ్చెర్ల ఎంపీడీవో హరిహర రావు, శివాని, వెంకటేశ్వర కళాశాలల ప్రతినిధులు, కేశవ రెడ్డి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## నైపుణ్య పోటీల్లో కంచిలి మోడల్ స్కూల్ ప్రతిభ

**కంచిలి, నవంబరు 7(వార్త):** జిల్లా స్థాయిలో నిర్వహించిన నైపుణ్య పోటీలలో ఐటి ట్రేడ్ విభాగంలో కంచిలి మండలం ఎమ్మెస్ పల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించారు ఈ మేరకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ వివరాలను విలేకరులకు శుక్రవారం అందజేశారు. ఈ విజయంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులు కృషి క్రమశిక్షణ సాంకేతిక నైపుణ్యంతో ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులు ఆరాధ్య పాణిగ్రాహి, రితిక బడిత్య, యాస్మిన్ చౌదరి, మద్ది పుష్పలతను ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ సత్యనారాయణ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



# నేడో..రేపో ..రైతులకు పీఎం కిసాన్ జమ

**శ్రీకాకుళం, నవంబరు 7(వార్త):** ఏపీ, రైతులకు మరో 2, 3 రోజుల్లో పీఎం కిసాన్ యోజన డబ్బులు రైతుల అకౌంట్లలో పడే ఛాన్స్ ఉంది. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఈ పథకం కింద ఇప్పటికే రెండు విడతల్లో రైతుల అకౌంట్లో నేరుగా 4000 రూపాయల వరకు జమ అయ్యాయి.ఈ ఏడాది చివరి విడత అయినటువంటి పీఎం కిసాన్ యోజన 21వ ఇన్ స్టాల్ మెంట్ డబ్బులు నేరుగా రైతుల అకౌంట్లలో జమ కానున్నాయి. ప్రతి అర్హత కలిగిన రైతు కుటుంబానికి సంవత్సరానికి 6,000 రూపాయలు నేరుగా వారి అకౌంట్లలో డైరక్ట్ టు బెనిఫిషియరీ ట్రాన్స్ ఫర్ ప్రాతిపదికన మూడు సమాన వాయిదాలుగా రూ. 2,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇప్పుడు రైతులు ఎదురుచూస్తున్న 21వ విడత డబ్బులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. తాజా సమాచారం ప్రకారం నవంబర్ మొదటి వారంలో పీఎం కిసాన్ యోజన డబ్బులు రైతుల అకౌంట్లో పడే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు దీనికి సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారం అందుబాటులో లేదు. ముఖ్యంగా పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో సుమారు 27 లక్షల రైతుల ఖాతాల్లో ఈ మొత్తం అడ్వాన్సుగా జమ చేశారు. ఈ రాష్ట్రాల్లో ప్రకృతి భీభత్సం కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ప్రస్తుతం పిఎం కిసాన్ యోజన డబ్బులు చివరి విడత కావడంతో ఈ నెలలో విడుదల చేసేందుకు ఎక్కువ అవకాశం ఉందని అధికారిక వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు బీహార్ ఎన్నికలు నడుస్తున్న నేపథ్యంలో ఎన్నికల అనంతరం డబ్బులు విడుదల చేస్తారా అనే సందేహం కూడా చాలామంది వ్యక్తం చేస్తున్నారు. అయితే నిజానికి ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పాత పథకంతో పాటు కొనసాగుతున్న పథకం కావున ఎన్నికల కమిషన్ ఈ స్కీం ద్వారా డబ్బులు విడుదల చేసేందుకు ఎలాంటి అభ్యంతరాలు తెలపకపోవచ్చు అని నిపుణులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పిఎం కిసాన్ యోజన కింద రైతులకు అందుతున్నటువంటి ఈ డబ్బు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వారికి ఒక గ్రాంట్ రూపంలో అందిస్తోంది. ఈ డబ్బులను రైతులు తమ ఇష్టానుసారం ఖర్చు చేసుకోవచ్చు. ఈ డబ్బులను రైతులు తమ వ్యవసాయ ఖర్చుల కోసం కానీ వ్యవసాయేతర ఖర్చుల కోసం గానీ ఖర్చు చేసినా ఎలాంటి అడ్డంకులు లేవనే సంగతి గుర్తించాలి.




## బిడిమిలో జాతీయ గీతం 150 ఏళ్ల వేడుకలు




**మందస, నవంబరు 7(వార్త):** జాతీయగీతం వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాంపురం పంచాయతీలో గల బిడిమి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహా జ్వాల మంత్రమే వందేమాతరం అని వక్తలు అన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, ఇప్పటికీ జాతీయ గౌరవం ఐక్యతను పెంచుతున్న వందేమాతరం దేశ ఐక్యతకు చిహ్నమన్నారు. స్వాతంత్ర కాంక్ష కలిగించిన జాతీయ గీతం వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా బిడిమి పాఠశాలలో జరిగిన అద్భుత కార్యక్రమమని హెచ్ఎం సార భాస్కరరావు అన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ



**మందస, నవంబరు 7(వార్త):** రైతుల పొలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల చోరీ కొనసాగుతోంది. ప్రత్యేకంగా మందస మండలంలోని బాలిగాం గ్రామం పరిసరాల్లోనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం జరుగుతోంది. గుర్తుతెలియని వ్యక్తులు రైతుల పంట పొలాలు, తోటలను లక్ష్యం గా చేసుకుంటున్నారు. ఇటీవల వరుసగా నాలుగు సార్లు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ను ఎత్తుకుపోతున్నారు. కొత్తకమలాపురం గ్రామం రెవెన్యూ భూమి పరిధిలో భావన సీమయ్య, బావన కృష్ణమోహన్, చమల్ల చక్రధర్, సీపాన చిరంజీవులకు చెందిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో ధ్వంసం చేసి, రాగి వైరును దోచుకున్నారు. ప్రస్తుతం వరి పంటలు చేతికి వచ్చే దశలో ఈ విధంగా జరగడం చాలా బాధాకరమని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనలపై అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా కొత్తగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను చోరీకి గురైన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో మంజూరు చేయాలని, దుండగులను శిక్షించాలని కోరారు.

## టి.బరంపురం పాఠశాలకు విరాళాలు



**ఇచ్ఛాపురం, నవంబరు 7(వార్త):** టి.బరంపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 12 సంవత్సరాలుగా రంగులు వేయకపోవడంతో అధ్వానంగా తయారైంది. దీంతో పాఠశాలకు రంగులు వేయటానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి సమక్షంలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్లో స్థానిక సర్పంచ్ కారంగి త్రినాథ్ రెడ్డి తో సహా పేరెంట్స్, గ్రామ పెద్దలు విరాళాలు సేకరించి ప్రధానోపాధ్యాయురాలు కు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ దూపన రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ మచ్చ మమతా, గ్రామ పెద్దలు తిప్పన ధనంజయ రెడ్డి, దూపన నారాయణ, కొయ్య రామ్మూర్తి, దక్కతా మోహన రావు, ఎదురు కేదారి, దుపనా నూకరాజు, దక్కతా వాసు, దక్కతా గణేష్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మనమిత్ర యాప్ సద్వినియోగం చేసుకోండి



**ఇచ్ఛాపురం, నవంబరు 7(వార్త):** మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో మనమిత్ర యాప్ కోసం వార్డులో ప్రజలందరికీ అవగాహన కల్పించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మొబైల్ లో పలు రకాల సిటిజన్ సేవలు ధ్రువపత్రాలు పొందవచ్చు నని వార్డు ఇన్ చార్జ్ జన్నేల సంతోష్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో విల్సన్ అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## బాహుదా నది వద్ద హెచ్చరిక బోర్డులు

**ఇచ్ఛాపురం, నవంబరు 7(వార్త):** బాహుదా నది బ్రిడ్జి వద్ద ఇసుక అక్రమ రవాణా ను అరికట్టడానికి హెచ్చరిక బోర్డు (బ్రిడ్జి నుండి 500 మీ ల లోపు) లను బ్రిడ్జి కి ఇరువైపులా ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ఎన్.వెంకటరావు తెలిపారు. ఇకపై ఆక్రమణ లకు పాల్పడితే కఠినచర్యలు తిసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అర్ఐ గుడియా చిరంజీవి సాహు, వీఆర్వో నర్తు కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.




# మొంథా నుంచి కోలుకోని గ్రామాలు

**-కిలోమీటర్ల మేర కోతకు గురైన రహదారులు -గర్భిణులు, వృద్ధులు, రోగులకు తప్పని తిప్పలు**

**-ఏపీటీపీసీ చైర్మన్ వద్ద మొర పెట్టుకున్న ప్రజలు**



**పలాస, నవంబరు 7(వార్త):** పలాస మునిసిపాలిటీ పరిధిలోని మొగిలిపాడు హైవే నుండి అడవికొత్తూరు, కోసంగిపురం వరకు సుమారు 2కిలోమీటర్ల గ్రావెల్ రోడ్ ఇటీవల వచ్చిన మ్మొంథా తుఫాన్ కారణంగా పూర్తిగా ధ్వంసం అయిపోయింది. మూడు దగ్గర్లో రోడ్ అడ్డంగా కోతకు గురై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు,వృద్ధులకు,గర్భిణీ స్త్రీలకు హాస్పిటల్ కు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయిందని ప్రజలు ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి తాత్కాలిక పనులు చేపట్టి రోడ్ మార్గం కల్పించాలని, తరువాత పక్కా రహదారి మార్గం కల్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు, స్థానిక శాసనసభ్యులు గౌతు శిరీష దృష్టిలో పెట్టీ తక్షణమే మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం కీలకం



**పలాస, నవంబరు 7(వార్త):** అహింసాయుత భారత స్వాతంత్య ఉద్యమంలో వందేమాతరం కీలకంగా మారిందని జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠ రావు అన్నారు. శుక్రవారం పలాస మండలం పెదంచలలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన మండల అధ్యక్షులు మామిడి ప్రసాదరావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆత్మనిర్భర భారత్ లో బాగంగా స్వదేశీ ఉద్యమ స్ఫూర్తి తో 150 ఏళ్ల భారత ఐక్య గీతం " వందేమాతరం" 1857 నవంబర్ 7 వ తేదీన "బంకించంద్ర చటర్జీ" రచించిన సంస్కృత గీతం వందేమాతరం, అహింసాయుత భారత స్వాతంత్య ఉద్యమంలో రనన్నినాదంగా ఉపయోగపడిందని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించిందని, యూవిద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ వందేమాతరం గీతాన్ని ఆలాపించడం జరిగింది. ఆత్మ నిర్భర భారత్ స్వదేశీ ఉద్యమ స్ఫూర్తి తో ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంటా స్వదేశీ అనే నినాదం తో మనమంతా స్వదేశీ వస్తువులనే వాడుదాం అన్ని రంగాలలో మన దేశ కళాకారులు, తయారు చేసిన వస్తువులనే వాడుదాం, మన దేశ ఆర్థిక వ్యవస్థను మరింత ప్రభావితం చేసే విధంగా పెంచదాం, స్వదేశీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం మనందరి ధ్యేయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి పొట్నూరు వెంకటరావు, ఆదినారాయణ, గ్రామ పెద్దలు, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి

**పలాస, నవంబరు 7(వార్త):** చిన్నప్పటినుంచి శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పట్నాయక్ అన్నారు. భారతదేశ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి.రామన్ జయంతిని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పట్నాయక్ అధ్యక్షత వహించారు.



కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ భారతీయ విజ్ఞానానికి ప్రతీక అని కొనియాడారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయం అధ్యాపకులు శ్రీ నరసింహులు మాట్లాడుతూ, రామన్ ఆవిష్కరణలు, ముఖ్యంగా రామన్ ఎఫెక్ట్ ప్రపంచవ్యాప్తంగా విజ్ఞాన శాస్త్ర రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను చదివి పరిశోధనా స్ఫూర్తిని పెంచుకోవాలని కోరారు. ఫిజిక్స్ లెక్చరర్ హేమాచలం మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను, ఆయన చేసిన పరిశోధనల విశేషాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. 'రామన్ ఎఫెక్ట్' సిద్ధాంతం గురించి, దాని శాస్త్రీయ నేపథ్యం గురించి సులభంగా అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం రాజేష్,హరి ప్రసాద్ ,ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెగుళ్లపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**మందస, నవంబరు 7(వార్త):** వరి పంటలకు తెగుళ్లు సోకే అవకాశం ఉందని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు మండేలా రామారావు (పలాస), మందస వ్యవసాయాధికారి జి.నాగరాజు అన్నారు. మందస పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అసిస్టెంట్ల తో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను అప్రమత్తం చేయాలన్నారు. ప్రస్తుత తరుణంలో వరి పంటకు బీపీహెచ్ (దోమపోటు) అధికంగా ఉందన్నారు. ఈ తెగులుకు తగిన మోతాదులో మందులను పిచికారి చేయాలన్నారు. రాత్రి వేళల్లో మంచు అధికంగా ఉంటుందని, దీంతో అగ్గి తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ఈ రెండు తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించి, మందులు చల్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి.ఉదయ్ కుమార్ కూడా ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఇచ్ఛాపురం బాలికలు



**ఇచ్ఛాపురం, నవంబరు 7(వార్త):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన స్టేట్ లెవెల్ అండర్ 19 ఖో ఖో పోటీల్లో మున్సిపల్ బాలికొన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థిని విజయలక్ష్మి నాయకో ఎంపికయ్యారు. విజయనగరం లో 8 నుండి 10 వరకు స్టేట్ లెవెల్ టోర్నమెంట్ జరుగుతుంది.అలాగే జి చందన ,జి యమిని శ్రీ అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యరు.స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ టోర్నమెంట్ వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం హై స్కూల్ లో జరుగుతుంది. హెచ్ ఎం బల్ల శ్రీనివాసరావు , పాఠశాల చైర్మన్ వెంకటరావు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు అభినందించారు.అలాగే బాలికల జూనియర్ కళాశాల కి చెందిన మౌనిక కూడా ఎంపికయ్యింది.

## గణేశ్వరరావు సేవలు అభినందనీయం

**మందస, నవంబరు 7(వార్త):** కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన సవర గణేశ్వరరావు సేవలు వెలకట్టలేనివని ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాలరావు, వక్తలు కొనియాడారు. బదిలీపై మందస ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఆయనను పాఠశాలలో స్థానిక సిబ్బంది, పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యాభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గణేశ్వరరావు హయాంలో పాఠశాల జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. స్వంత ఖర్చులతో విద్యార్థులకు అనేక సౌకర్యాలతో కల్పించారని, అతని పర్యవేక్షణలో ఉపాధ్యాయులు అందరూ చక్కగా పనిచేసి పాఠశాల కీర్తి ప్రతిష్టలు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఇనుమడింపజేసారని అన్నారు. అనంతరం ఆయనను కొత్తపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఊరేగిస్తూ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి సేనాపతి మురళి, పీఎంసీ చైర్పర్సన్ ప్రతినిధి కోమటి తిరుపతిరావు, సీనియర్ న్యాయవాది గుంట పున్నయ్య, ఉప సర్పంచ్ దివాకర్ పాణిగ్రహీ, సేనాపతి జగదీశ్వర రావు, రిటైర్డ్ టీచర్ దువ్వాడ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు జి.భీమారావు, జి.జానకమ్మ, ఎం.లక్ష్మణరావు, ఎ.అప్పారావు, బి.పాపమ్మ, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, ఎస్.హారిక, ఎండీఎం సింబ్బంది, ఆయాలు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పలాస కిడ్నీ పరిశోధన కేంద్రానికి రూ.9.21 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**పలాస, నవంబరు 7(వార్త):** పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రభుత్వం రూ.9.21 కోట్లు మంజూరు చేసింది. యంత్రాలు, పరికరాల కొనుగోలుకు ఈ నిధులు కేటాయిస్తున్నట్లు, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి కార్యదర్శి జి.వీరపాండియన్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిధులతో కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో యంత్రాలు, పరికరాలు కొనుగోలు చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలు కలుగుతుంది. ఈ నిర్ణయంతో పలాస ప్రజలకు వైద్య సేవలు మెరుగుపడతాయని శాసనసభ్యురాలు గౌతు శిరీష తెలియజేసారు. పలాస కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కి, బీజేపీ ముఖ్య నాయకులకు, అభినందనలు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# వందేమాతరం భారతీయుల ఔన్నత్యానికి ప్రతీక

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**పోలాకి, నవంబరు 7(వార్త):** వందేమాతరం జననీ గీతం పుట్టి 150 ఏళ్లైన ఈ చారిత్రాత్మక సందర్భం దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. మబుగాం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన వందేమాతరం, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన ఓ అగ్నిగీతమని, ఈ జాతీయ గీతం దేశ భక్తిని, ఏకత్వాన్ని, త్యాగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర స్వహుతుల త్యాగాలను స్మరించుకునేందుకు, ఈ గీతం యొక్క పవిత్రతను మరింతగా పూజించేందుకు ఈ 150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. భారత మాతకు వందనం చేసే ఈ గీతం, దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి కొత్త స్ఫూర్తి నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, యాళ్ళ వేణుగోపాలరావు, ధర్మాన అమ్మనాయుడు, తహశీల్దార్, ఎంపీడీవో, మండలం విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాంతినికేతన్‌లో వందేమాతరం దినోత్సవం




**ఇచ్ఛాపురం, నవంబరు 7(వార్త):** శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వందేమాతరం 150 సంవత్సరాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సభకు స్కూల్ చైర్మన్ డి. కృష్ణ మూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు. వందేమాతరం గీత రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ కె. సి. పూరి ఉపాధ్యాయులు శంకర్, శ్రీధర్, రవి, కృష్ణ, శాంతి, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, మీనా, స్నేహ, రోజా, సరోజినీ, శిరీష, కీర్తి యస్. పి. యల్స్ జిహారిక, యువశ్రీ ఇంటరక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియా సెక్రటరీ డి. హర్ష వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం, నవంబరు 7(వార్త):** మండలం,కొఠారి గ్రామానికి చెందిన చిన్నారి దియా చికిత్స కోసం సావాడ గణేష్ రెడ్డి స్నేహితులు మరియు కొంతమంది దాతల ఆర్థిక సహాయంతో 55,555/- రూపాయలు సహాయం చేశారు. ఇందుకు సహాయం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొఠారి గ్రామ సర్పంచ్ ప్రతినిధి దుక్క ఆనంద్,ఇసురు చిన్నయ్య,అనపాన శ్రీరామ్ మరియు సన్యాసిపుట్టుగ గ్రామ సభ్యులు మాసుపత్రి యాదవ్ రెడ్డి,బోర యకంబర్, నీలాపు డాన్,పనపాన దామోదర్ పాల్గొన్నారు.

## దేశ సమైక్యతకు వందేమాతరం



**పలాస, నవంబరు 7(వార్త):** వందేమాతరాము నకు 150 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం రామక్రిష్ణపురంలో ఉన్న శ్రీ సత్య సాయి విద్యావిహార్ విద్యార్థిని విద్యార్థులు సామూహికంగా భక్తిశ్రద్ధలతో వందేమాతరం ఆలపించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాఠశాలలో నిర్వహించాలని సూచించన నేపథ్యంలో విద్యార్థులంతా ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశం మాట్లాడుతూ దేశ సమైక్యతకు వందేమాతరం దోహదం పడుతుందని చెప్పారు. వందేమాతరం భారత సాధారణ ప్రజలకు, స్వాతంత్ర్య ఉద్యమానికి గొప్ప ప్రేరణనిచ్చిన అని చెప్పారు జాతీయ గీతం అని చెప్పారు. దీనిని బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న రచించారు. ఆ తర్వాత ఆయన ప్రసిద్ధ నవల 'ఆనందమఠ్'లో 1882లో ప్రచురితమైంది. అర్థం"వందేమాతరం" అంటే "తల్లి, నీకు నమస్కరిస్తున్నాను" అని అర్థం చెప్పారు. ఈ గీతంలో భారత మాతృభూమి దేవతలా స్తుతించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మురళీ క్రిష్ణ, ఉపాధ్యాయులు అనుదీప్, వివేకానంద, రఘు, గురునాథ్, మొదలైన ఉపాధ్యాయలందరూ పాల్గొనారు.

## ఉపాధి వేతనదారులకు ఈ కేవైసీ తప్పనిసరి



**జలుమూరు, నవంబరు 7(వార్త):** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతన దారులకు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన రావు తెలిపారు. శుక్రవారం తిమడాం పంచాయతీలో ఉపాధి హామీ పథకం భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెలమల చంద్రభూషణ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఉపాధి పని కల్పనకు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. సర్పంచ్ సత్యవతి, పంచాయతీ కార్యదర్శి సుశీల పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం వేడుకలు




**పలాస, నవంబరు 7(వార్త):** భారతీయుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిన వందేమాతరం గేయమని పలాస ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి ప్రవీణ కుమారి అన్నారు. పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో గల ఎస్.బి.ఎస్.వై.ఎమ్. డిగ్రీ కాలేజీలో వందేమాతర గేయం 150 సంవత్సరంలు అయిన సందర్భంగా ప్రిన్సిపాల్ టి. ప్రవీణ కుమారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కళాశాలలో విద్యార్థులకు వందేమాతర గేయాన్ని పాడించారు. ఈ గేయ రచయిత బంకించంద్ర చటర్జీ గూర్చి మరియు బ్రిటిష్ వారి పరిపాలనలో ఉన్నప్పుడు ఈ గేయం ప్రతి భారతీయుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపి, స్వాతంత్ర పోరాటానికి ఎంతగానో తోడ్పడిందని కొనియాడారు. అనంతరం 10 గంటలకు విద్యార్థులచే వందేమాతరం గేయం పాడించి, కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఇందులో ఎన్సిసి క్యాడెట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ 3 యూనిట్లు పీవోలు, ఎన్.సి.సి. కేర్ టేకర్ వంకల రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్జీ రంగా సిద్ధాంతాలు నేటి తరానికి ఆచరణీయం

### - మాజీ మంత్రి గౌతు శివాజీ, ఎమ్మెల్యే గౌతు శిరీష -ఘనంగా పార్లమెంట్ భీష్ముని జయంతి



**పలాస, నవంబరు 7(వార్త):** స్వర్గీయ ఆచార్య ఎన్జీ రంగా సిద్ధాంతాలు నేటి తరానికి ఆచరణీయమని మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషలు పేర్కొన్నారు. విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయంలో ఎన్జీ రంగా 125వ జయంత్యుత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కురాడి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో మాజీ మంత్రి శివాజీ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి ఆయన ఎనలేని సేవలందించారని, పార్లమెంట్ భీష్మునిగా ఖ్యాతిగాంచారని మననం చేసుకున్నారు. ఎన్జీ రంగా ప్రియశిష్యుడు సర్దార్ గౌతు లచ్చన్న అని, శ్రీకాకుళం జిల్లాతో ఆయనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, మాజీ లోక్ సభ సభ్యులు, రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎంపీ డాక్టర్ ఎలమంచిలి శివాజీ, గ్రంథాలయ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద, తదితరులు పాల్గొని రంగా ఉన్నత్యం రేపటి తరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## సుడిదోమపై రైతులు అప్రమత్తంగా ఉండాలి



**కంచిలి, నవంబరు 7(వార్త):** ప్రస్తుత వరి పంటలో కంచిలి మండలంలో అనేకచోట్ల సుడిదోమ తీవ్రత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని దీనిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కే సురేష్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం బోరగాం, భోగాపని, కూడాభద్ర తదితర గ్రామాల్లో వరి పంటను పరిశీలించారు. పలుచోట్ల వరి దుబ్బు అడుగు భాగంలో దోమలు రసాన్ని పీల్చడం వలన పైరు పసుపు నుంచి ఎరుపు రంగుగా మారి సుడులు సుడిలుగా ఎండిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలు అలాగే పంటకు నత్రజని అధిక మోతాదులో చల్లడం ముఖ్య కారణాలని ఏవో పేర్కొన్నారు. రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి సుడిదోమ నివారణకు కృషి చేయాలని కోరారు. వరి పొలంలో కాలిబాటలు తీసి గాలి వెలుతురు ప్రసరించేలా చూడాలని అన్నారు. అలాగే పొలంలో నీటిని బయటకు తీయాలని సూచించారు. దోమ నివారణకు విచక్షణారహితంగా మందులు పిచికారి చేయవద్దని సూచించారు. దోమలు ఉండే వరి దుబ్బు మొదలలో లీటర్ నీటిలో ఎసిఫేట్ రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## క్యాన్సర్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం



**జలుమూరు, నవంబరు 7(వార్త):** క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించుకుంటే నివారణ సాధ్యమవుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. శుక్రవారం జలుమూరు మండలం తిమడాం లో సైరిగాం పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి పట్ల భయం వీడాలని, ముందుగా అవగాహన పరుచుకుంటే వ్యాధిని దూరం చేయవచ్చునని తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో సమగ్ర అభివృద్ధి

**నరసన్నపేట, నవంబరు 7(వార్త):** కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు సమర్థవంతంగా అభివృద్ధి జరుగుతుందని ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఇప్పటికే పట్టణంలో ఉపాధి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. రహదారుల కోసం ఎవరైనా తెలియజేస్తే పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



## డయాలసిస్ రోగులకు పండ్లు పంపిణీ



**పలాస, నవంబరు 7(వార్త):** సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకట రమణ ధర్మపత్ని స్వర్గీయ తలగాపు ఝాన్సీ జ్ఞాపకార్థం పలాసలోని వైయస్సార్ కిడ్నీ రీసెర్చ్ కేంద్రం నెఫ్రా ప్లస్ లో కిడ్నీ డయాలసిస్ రోగులకు పండ్లు, బిస్కెట్లు తలగాపు ఝాన్సీ మెమోరియల్ పేరిట పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలాస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు ( నాని) మాట్లాడుతూ, ఉద్దానంలో మూడు దశాబ్దాల నుంచి కిడ్నీ వ్యాధి మహమ్మారికి అనేకమంది బలైనారని, గత ఏడాది నవంబర్ 7వ తేదీన కూడా కోటబొమ్మాలి చెందిన తలగాపు ఝాన్సీ కిడ్నీ వ్యాధితో అస్తమించారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణకు ఆమె చేదోడు వాదోడుగా నిలుస్తూ.. సమాజం పట్ల సామాజిక స్పృహ కలిగి ఉండడమే కాక వివిధ ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ, ఆదర్శ గృహిణిగా నిలిచారన్నారు. ఆమె భౌతికంగా దూరమై ఏడాది కావస్తున్న గాని భర్త అడుగుజాడల్లో నడుస్తూ.. కొన్ని ఆశయాలు, అభ్యుదయ భావాలు, సేవా దృక్పథం కలిగిన తలగాపు ఝాన్సీ నిర్దేశించుకున్న ఆశయాలు నెరవేర్చేందుకు తలగాపు ఝాన్సీ మెమోరియల్ పేరిట సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ ముందుకు రావడం హర్షణీయమన్నారు. వివిధ సేవా కార్యక్రమాలు ఆమె జ్ఞాపకార్థం ఒక ఏడాది నుంచి కొనసాగిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నామని దేవ విశ్వేశ్వరరావు ( నాని) స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెఫ్రో ప్లస్ మేనేజర్ ద్రోణ, కిడ్నీ డయాలసిస్ టెక్నీషియన్స్ తెలుకుల దీపిక,, బి. తిరుమలరావు, తలగాపు ప్రసాద్, ముకుంద, గోపి, సంజీవి నవీన్, చైతన్య పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడులు సాధించాలి

### -ఏడీఏ వెంకట్రావు

**మెళియాపుట్టి, నవంబరు 7(వార్త):** మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించే దశగా రైతులు ముందుకు సాగాలని జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ సిహెచ్ వెంకట్రావు అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన మరియు ఆత్మ పథకముల క్రింద రైతులుకు వరి సాగులో రకాలు నీటియాజమాన్యం, సమగ్ర సస్య రక్షణ, దోమపోటు నివారణ చర్యలతో అధిక దిగుబడులు సాధించే దశగా చేపట్టవలసిన అంశాలపై శుక్రవారం నాడు మండలంలో గల కోసమాల, దీనబంధుపురం, తదితర గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సాగులో చేపట్టవలసిన అనేక అంశాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏడిఏ సిహెచ్ వెంకట్రావు, కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస శాస్త్రవేత డాక్టర్ కిరణ్, వ్యవసాయ అధికారి దానాకర్ణుడు, ఏఈఓ సుమంత్, వీఏలు శివకుమార్, క్రాంతికుమార్, రైతులు తదితరులున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# జాబ్‌మేళాలో 203 మంది ఎంపిక



**జలుమూరు, నవంబరు 7(వార్త):** జలుమూరు మండలంలోని వంశధార డిగ్రీ కాలేజీలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 378 మంది అభ్యర్థులు పాల్గొనగా, వీరిలో 203 మంది ఎంపికైనట్లు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయికుమార్ తెలిపారు.

## పోటీ తత్వంతో విజయాలు సొంతం




**సోంపేట నవంబరు 7(వార్త):** విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ పోటీ తత్వంతో చదివి మంచి విజయాలు సొంతం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ఆరవ అదనపు కోర్టు న్యాయమూర్తి కే.కిషోర్ బాబు పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయ సేవలు ప్రాథమిక సూత్రాలు, ప్రాథమిక హక్కుల పై మరింత అవగాహన కలిగేందుకు స్థానిక బాలికోన్నత పాఠశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కృషి పట్టుదలతో ఒకవైపు పాఠ్యాంశాలు చదువుతూ మరోవైపు సామాజిక అంశాలను కూడా అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రాథమిక హక్కులు ప్రాథమిక బాధ్యతలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పుష్పాంజలి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీఎస్ శైలేంద్ర, సీనియర్ న్యాయవాది ఎం సర్వేశ్వరరావు, జీ పున్నయ్య పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన జడ్జి



**నరసన్నపేట, నవంబరు 7(వార్త):** నరసన్నపేట మండల న్యాయస్థానం పరిధిలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను సివిల్ జడ్జి ఎస్ వాణి అందజేశారు. శుక్రవారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీన లీగల్ లిటరసీ డే సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఆమె బహుమతులను అందజేశారు. కార్య క్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు..ఒకరికి తీవ్ర గాయాలు



**నరసన్నపేట, నవంబరు 7(వార్త):** నరసన్నపేట -జడూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం టెక్కలి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న కారు జడూరు వద్ద ద్విచక్ర వాహనంపై వస్తున్న వడ్డీతాంద్ర వాసి రెడ్డి శ్రీరాములును ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీరాములకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు 108 వాహనంలో నరసన్నపేట ఏరియా హాస్పిటల్కు తరలించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజల నుంచి ..
## వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బగ్గు

**పోలాకి, నవంబరు 7(వార్త):** మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. శుక్రవారం పోలాకిలోకి మబగాం క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. నరసన్నపేట మాజీ ఎంపీటీసీ నేటి విశ్వేశ్వరరావు వినతిపత్రం సమర్పిస్తూ పట్టణంలో చెరువులు అధ్వానంగా ఉన్నాయని, రహదారులకు కూడా మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు.



# అమరులు వేగుచుక్కలై వెలుగొందుతారు



**పలాస, నవంబరు 7(వార్త):** నూతన మానవుని ఆవిష్కరించాలని దోపిడీ పీడన అసమానతలు లేని, నూతన సమాజాన్ని కాంక్షించి ఎంతోమంది ఉన్నత విద్యను ఉద్యోగాలను ఉన్నతమైనజీవితాన్ని పణంగా పెట్టి దోపిడి రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి అశువుల భాసారని, అమరులు సజీవంగా ఉంటారని, వేగుచుక్కలై వెలుగు గొందుతారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం బొడ్డపాడులో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ అధ్యక్షతన అమరుల సంతాప సభ నిర్వహించారు. నక్సల్ బరి శ్రీకాకుళ ఉద్యమాల వెలుగులో గోదావరి లోయ ప్రతిఘటనా పోరాటాలతో వేలాది ఎకరాల భూములను ఆదివాసులు దళితులు పేదలు పోరాడి సాధించుకున్నారని గుర్తు చేశారు. ఒక్క గోదావరి ప్రాంతంలోని పది లక్షలు ఎకరాల పోడు భూమిని, ఈ పోరాటం ప్రజలకు అందించిందన్నరు. శ్రీకాకుళ ఉద్యమంలో ఆణిముత్యాలు లాంటి అగ్ర నాయకులను పంచాది కృష్ణమూర్తి, తామడ గణపతి, సుబ్బారావు పాణిగ్రాహి, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, డాక్టర్ భాస్కరరావు, దేవుని మల్లికార్జున్, పైలా వాసుదేవరావు, కుమార్ అన్న వాటి వారిని కాల్చి చంపారు. శ్రీకాకుళ ఉద్యమం గోదావరిలోకి విస్తరించిందాని, ఇవాళ దండకారణ్యం మద్యభారతంలో విస్తరించిన విప్లవోద్యమాన్ని అణిచివేయడానికి కగారర్ పేరుతో కూంబింగ్ నిర్వహించి మోదీ, అమిత్ షా నాయకత్వాన బడా కార్పొరేట్ సంస్థలకు ఆడవు ల ను ఖనిజ సంపదను, ప్రకృతి వనరులను, మానవ వనరులను కట్టబెట్టడానికి మావోయిస్టు ముక్త్ భారత్ పేరుతో దారుణంగా ఆదివాసీలను చంపుతామన్నారు. మరోవైపు మానసికంగా లొంగు బాటు నన్ను ప్రోత్సహిస్తూ విప్లవోద్యమ మీకు లేదని కొంగుబాటు గురి చేస్తూ ఉద్యమం లేదన్నట్టుగా లొంగుబాట్లు కోట్ల ప్రోత్సహించి ప్రజలు ఉద్యమం ఆగిపోయిందని, అయిపోయిందని, పాలకుల పెద్ద ఎత్తున మానసిక యుద్ధానికి దిగడంతో ఆర్థిక అసమానతలు సాంస్కృతిక అసమానతలు, అణిచివేతల కొనసాగుతున్నంతకాలం నిరుద్యోగం పాండవ వంచి విద్య వైద్యం కి పేదల దూరమైనంత కాలం ఈ దేశంలో విప్లవోద్యమం సజీవంగా బతికే ఉంటుందాని అన్నారు. అంతిమంగా అసమానతలు లేని సమాజం స్థాపించే వరకు వివిధ రూపాల్లో ఉద్యమం కొనసాగుతుందాని, చారుమ%శీ%జదర్ దగ్గర నుండి నంబాల కేశవరావు వివిధ రూపాల్లో రాజ్యం ఎన్ని హత్యలు చేసిన హత్యలతో విప్లవోద్యమాన్ని ఆపడం ఎవరి తరం కాదని పేర్కొన్నారు. దేశంలో పేర్కొన్న సమస్యలు పరిష్కరించడంలో పాలకుల విఫలమయ్యారు. శ్రీకాకుళం జిల్లాలు కార్గో ఎయిర్పోర్ట్ ఏర్పాటు పేరుతో పవర్ ప్లాంట్ పేరుతో వేలాది ఎకరాలు భూసేకరణ చేసి కార్పొరేటర్లు కట్టబెట్టడానికి చూస్తున్నారు. ఇక్కడ వంశధార ఇచ్చాపురం వరకు, కిడ్నీ వ్యాధి మూలాలను శోధించే రూపుమాపరు. జీడి కొబ్బరి గిట్టుబాటు ధరలు ఇవ్వరు. ఆదివాసులకు ఐటిడిఏ ఇవ్వరు. ఆదివాసి గ్రామాల 5వ షెడ్యూల్లో చేర్చరు. ఈ సమస్యలు ఇక్కడ పాలకుల కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ వీరస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్, పి ఓ డబ్ల్యు అధ్యక్షురాలు బదకల ఈశ్వరమ్మ, కార్యదర్శి కృష్ణవేణి, పివైఎల్ కన్వీనర్ జగన్, వంకల పాపయ్య, గాయకుడు కుత్తుం వినోద్ పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**మందస, నవంబరు 7(వార్త):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు చౌదరి మురళీకృష్ణ, ముడిమించి నవీన్ కుమార్ యాదవ్ అన్నారు. మందస మండలంలోని అంబుగాం గ్రామంలో జల జీవన్ మిషన్ లో భాగంగా ఇంటింటికీ కుళాయి అందించే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. అంబుగాంనకు ఇంటింటికీ మంచినీరు అందించే పథకం ప్రారంభం కావడం గర్వకారణమన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. అంబుగాంనకు ఈ పథకం మంజూరు చేసిన పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చౌదరి మురళీకృష్ణ, ముడిమించి నవీన్ కుమార్ యాదవ్ లతో పాటు రెల్ల జగదీశ్, సప్ప జీవన్, కద్దాల సోమనాథం, ఇంజనీరింగ్ అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు






**ఎల్ ఎన్ పేట,, నవంబరు 7(వార్త):** లక్ష్మీ నర్సు పేట గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు మోడల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో "వందేమాతరం 150 ఏళ్ల సంబరాల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వందేమాతరం గేయాన్ని పాడుతూ పురవీధుల్లో ర్యాలీ గా వెళ్లారు .అనంతరం వక్తలు వందేమాతరం గేయాన్ని రాసిన వారు గేయ ప్రాముఖ్యత ను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు లయన్.డా.ఎం.కె.మిశ్రో, ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.రామారావు, పి.లక్ష్మణరావు, టి.ఉపేంద్ర, సిబ్బంది లక్ష్మణరావు, సింహాద్రి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, ఉమెన్ వెల్ఫేర్ సెక్రటరీ నీలిమ, గ్రామస్తులు వూణ్న ఫకీరు, అంగన్వాడీ కార్యకర్తలు ఆరుద్ర, విజయలక్ష్మి, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యుత్ స్తంభాలు మారుస్తుండగా ప్రమాదం..
## ఒకరి మృతి



**నరసన్నపేట, నవంబరు 7(వార్త):** రెల్లివలస గ్రామంలో గురువారం సాయంత్రం విద్యుత్ స్తంభాలు మారుస్తుండగా జరిగిన ఘోర ప్రమాదంలో నడగాం గ్రామానికి చెందిన బాణాల రాము (48) అక్కడికక్కడే మృతి చెందారు. ట్రాక్టర్ సహాయంతో స్తంభాలు వేస్తున్న సమయంలో ట్రాక్టర్ బోల్తాపడడంతో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో జోగి రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి ఆయనని ఆసుపత్రికి తరలించారు.

## ముందుకు సాగని
## ప్రసూతి విభాగ భవన నిర్మాణాలు



**నరసన్నపేట, నవంబరు 7(వార్త):** నరసన్నపేట ఏరియా హాస్పిటల్లో 50 నుంచి 100 పడకలకు పెంచుతూ చేపట్టిన నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. రూ. 12.60 కోట్లతో ప్రసూతి, శిశు ఆరోగ్య విభాగ భవన నిర్మాణాలకు 2019 లో అంకురార్పణ చేశారు. నేటికీ సుమారు 7 సంవత్సరాలు అవుతున్నా మందకొడిగా పనులు సాగుతున్నాయి. ఏరియా హాస్పిటల్కి ప్రసూతి విభాగానికి కలుపుతూ రహదారిపై ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం మంజూరైనా పనులు జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన




**నరసన్నపేట, నవంబరు 7(వార్త):** జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.పి.లత క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన చికిత్సల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులుతో "క్యాన్సర్ రహిత సమాజం-మన అందరి బాధ్యత" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలు మానుకోండి!

**ఎల్ఎన్ పేట, నవంబరు 7(వార్త):** టీడీపీ నాయకులు వ్యక్తిగత దూషణలు మానుకొని మండల అభివృద్ధికి పాటు పడాలే తప్ప మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, కించపరిచే విధంగా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని మండల వైకాపా నాయకులు శుక్రవారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఎన్నెన్ని సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. పాఠశాలలు, గ్రామ సచివాలయాలతో పాటు ఇతరత్రా భవనాలు,డ్రైనేజీలు, రోడ్లు ఎంతెంత అభివృద్ధి చేయడం జరిగింది అనేది ప్రజలంతా గమనిస్తూఉన్నారని, రాబోయే ఎన్నికలలో టిడిపి నాయకులకు ప్రజలు తప్పకుండా బుద్ధిచెబుతారని వారు అన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546